RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 405 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 29 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## పాక్ గుండెల్లో గుబులు

- ఉగ్రవాదులను తరలిస్తున్న దాయాది సైన్యం?
- పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం
- ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి
- 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారు

# ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా?

- కేసీఆర్‌పై మండిపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి
- "ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి
- ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి
- పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి
- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారు
- ఆపరేషన్ కగార్‌పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
- జాతీయ పార్టీలో జాతీయ విధానం ఉంటుంది
- దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలి'



హైదరాబాద్

ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. "కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. "ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. - మిగతా3లో



## పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలి

- పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు
- దిద్దుబాటు చర్యలకు దిగిన కాంగ్రెస్ అధిష్టానం
- అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచన
- పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్దతో కట్టుబడి ఉండాలని నాయకులను ఆదేశం



## సంయమనం పాటించండి

- ఇండియా, పాక్‌ను కోరిన చైనా
- ఒకర్ని ఒకరు కలుసుకుని.. చర్చల ద్వారా విబేధాలను పరిష్కరించుకోవాలి
- ప్రాంతీయ స్థిరత్వాన్ని, శాంతిని నెలకొల్పాలి
- ఉద్రిక్త పరిస్థితుల్ని చల్లార్చే ఎటువంటి చర్యనైనా స్వాగతిస్తాం
- చైనా విదేశాంగ ప్రతినిధి గువో జాయికున్

## ప్రజల సొత్తుని అన్నిరంగాల్లో దోచుకున్నారు



- కేసీఆర్‌పై మహేష్ గౌడ్ షాకింగ్ కామెంట్స్
- బీజేపీ గురించి నిన్నటి సభలో కేసీఆర్ కనీసం మాట్లాడలేదు
- కేసీఆర్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- అధికారం నుంచి దిగిపోయిన తర్వాత కూడా కేసీఆర్ అబద్ధాలతో మభ్యపెట్టడానికి చూస్తున్నారు

హైదరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ విమర్శించారు. బీజేపీ గురించి నిన్నటి సభలో కేసీఆర్ కనీసం మాట్లాడలేదని అన్నారు. కేసీఆర్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నిన్నటి సభలో కేసీఆర్ మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని అన్నారు. ఆ సభలో జనాలకంటే ఎక్కువ విస్కీ బాటిల్స్ ఉన్నాయని ఎద్దేవా చేశారు. సభలో మహిళలు కనిపించలేదని అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని మహేష్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. అధికారం నుంచి - మిగతా3లో



## కేసీఆర్ అబద్ధాలు చెప్పడంలో దిట్ట

- 'కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై చర్చకు వస్తారా?'
- తెలంగాణ విధ్వంసానికి మొదటి ముద్దాయి కేసీఆర్
- అధికారం పోయాక మావోయిస్టులు గుర్తుకు వచ్చారా?
- మావోయిస్టులను వెనకేసుకురావడాన్ని ప్రజలు గమనిస్తున్నారు.
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

## ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం

- తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనే
- సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదే
- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్

తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా - మిగతా3లో



## ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలి

- మోదీతో రాజ్‌నాథ్ భేటీ..
- భారత సైన్యం, సరిహద్దు భద్రతపై చర్చ!
- సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలి
- సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటన
- తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడి

# తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే

- కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట
- భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారు
- "గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- 'తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా?
- ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారు



నల్గొండ

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.
"గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు - మిగతా3లో

# పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలి

**న్యూఢిల్లీ :** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం క్లియర్ కట్‌గా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్ధతో కట్టుబడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.



**వివాదాస్పద వ్యాఖ్యలు**

పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే.. పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలి

**ఢిల్లీ:** పహల్గాం దాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని మోదీతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఇక.. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ కూడా పాల్గొన్నారు. మరోవైపు.. రక్షణ వ్యవహారాలపై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కూడా సోమవారం భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి ఘటనతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిన భారత్.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికే పాక్ జాతీయులను వారి దేశానికి పంపించింది. మరోవైపు.. నియంత్రణ రేఖ వెంట ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించే పాక్.. కొన్నేళ్లుగా రూటు మార్చిందని నిఘా వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి. ఆన్‌లైన్ వేదికగా కశ్మీరీ యువతను ఆకర్షించి, తమ భావజాలం వైపు మొగ్గు చూపిన వారికి సరైన పత్రాలతో వీసాలిచ్చి పాక్‌లోకి తీసుకెళ్తోందని పేర్కొన్నాయి. తీవ్రవాద భావజాలం ఉన్న వ్యక్తులను ఎంపిక చేసుకోవడంతో పాటు ఆయుధాలు వాడగల, దాడులు నిర్వహించగల సామర్థ్యం ఉన్నవారిని తమవైపు ఆకర్షిస్తోందని చెప్పాయి.

కొన్నేళ్లలో ఇలా 300 మందికి పైగా కశ్మీర్ యువత అధికారిక ప్రయాణ పత్రాలతో పాక్‌కు ప్రయాణించారని పలు కథనాలు వెల్లడించాయి. వీరిలో పలువురు నిషేధిత ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందుతున్నారు. తర్వాత ఉగ్రసంస్థల్లో చేరి, సరిహద్దు ద్వారా అక్రమంగా చొరబాట్లకు పాల్పడతారు. అనంతరం జమ్మూకశ్మీర్‌లోని పౌరులు, భద్రతా దళాలపై ఉగ్రదాడులు చేస్తారు. అయితే ఇలా చొరబాట్లకు పాల్పడినవారిలో 15 మంది ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. ప్రస్తుతం ఇలా శిక్షణ పొందిన తొమ్మిది మంది క్రియాశీలకంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నారని సమాచారం. వారిలో కొందరు పాకిస్తాన్‌లో ఉండి, మరికొందరు కశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు సహకారం అందిస్తున్నారు.



**పాక్‌కు సైనిక విమానాలు..**

పహల్గాం దాడితో సరిహద్దుల్లో అలజడి వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా టర్కీకి చెందిన పలు సీ-130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయ్యాయి. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, భారత్ కూడా అలర్ట్ అయ్యింది.

# భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు

భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట. ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని




ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.

# పాక్ గుండెల్లో గుబులు..

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుద్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతో పాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



## తెలుగు రాష్ట్రాల్లో వక్ఫ్ ఆస్తులు ఎన్నంటే..?




దేశంలో వక్ఫ్(సవరణ) చట్టం-2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. విపక్షాల అభ్యంతరాలను తోసిరాజని ఈ సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు అమల్లోకి వచ్చింది. అయితే వక్ఫ్(సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పలు పార్టీలతో పాటు మైనారిటీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. మరోవైపు ఈ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఏయే రాష్ట్రాల్లో వక్ఫ్ ఆస్తులు ఎన్నున్నాయే దానిపై కేంద్రం తాజాగా ప్రకటన చేసింది. దేశంలో వక్ఫ్ ఆస్తులు అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాలున్నాయని తెలిపింది. దేశంలో వక్ఫ్‌కు సంబంధించి 8,72,352 స్థిరాస్తులు, 16,713 చరాస్తులు ఉన్నాయని ప్రకటించింది. అలాగే ఇప్పటివరకు 994 వక్ఫ్ ఆస్తులను ఇతర అవసరాలకు కేటాయించినట్లు వివరించింది. ఉత్తరప్రదేశ్‌లో సున్నీల స్థిరాస్తులు 2,17,161, షియాల స్థిరాస్తులు 15,386 ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో 14,685 స్థిరాస్తులు, 85 చరాస్తులున్నట్లు తెలిపింది. తెలంగాణలో 45,682 స్థిరాస్తులు ఉన్నట్టు ప్రకటించింది.

## సంయమనం పాటించండి



**న్యూఢిల్లీ:** ఇండియా, పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని డ్రాగన్ దేశం చైనా కోరింది. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుతం ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మరో వైపు కొన్ని రోజుల నుంచి నియంత్రణ రేఖ వద్ద ఇరు దేశాల బలగాలు ఫైరింగ్‌కు పాల్పడితున్నాయి. ఈ నేపథ్యంలో చైనా విదేశాంగ ప్రతినిధి గువో జాయికున్ మీడియాతో మాట్లాడుతూ ఈ అభ్యర్థన చేశారు. ఇరు దేశాలు సంయమనం పాటిస్తాయని ఆశిస్తున్నామని, ఒకర్ని ఒకరు కలుసుకుని.. చర్చల ద్వారా విబేధాలను పరిష్కరించుకోవాలని, ప్రాంతీయ స్థిరత్వాన్ని, శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నట్లు చైనా ప్రతినిధి జాయికున్ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల్ని చల్లార్చే ఎటువంటి చర్యనైనా స్వాగతిస్తామని చైనా పేర్కొన్నది. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు కొత్త ఉద్రిక్తతలకు దారి తీశాయి. నాలుగు ఏళ్ల తర్వాత మళ్లీ ఇండో, పాక్ బోర్డర్ వద్ద కాల్పులు ఘటనలు జరిగాయి. ఇక పెహల్గామ్ దాడికి తామే కారణమని చెప్పుకున్న ద రెసిస్టెన్స్ ఫ్రంట్.. ఇప్పుడు ఆ ఘటనతో తమకు బాధ్యత లేదని చెప్పుకున్నది. ఉగ్రదాడి ఘటనపై తటస్థ విచారణకు సహకరించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కోరారు. భారత్ మాత్రం ప్రతీకార చర్యగా సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇండ్లను కూల్చివేస్తోంది.

## వారి ప్రాణాలను అడ్డంపెట్టుకుని రాష్ట్ర హెూదా అడగబోను : జమ్ముకశ్మీర్ సీఎం



పహల్గాంలో అతిథులను కాపాడుకోవడంలో తాను విఫలమయ్యానని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా ఆయన ప్రకటన చేశారు. అయితే ఆ 26 మంది ప్రాణాలను అడ్డంపెట్టుకొని తాను రాష్ట్రహెూదాను డిమాండ్ చేయబోనని ఆయన హామీ ఇచ్చారు. జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు ఆ డిమాండ్ సరికాదని, మరేదైనా రోజు ఆ డిమాండ్ లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు జమ్ముకశ్మీర్ అసెంబ్లీ సోమవారం అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. 'ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పని చేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి' అని అన్నారు. పహల్గాం దాడి తర్వాత తాపే ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహెూదా కోసం డిమాండ్ చేయాలని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదని చెప్పారు. గతంలో రాష్ట్రహెూదా అడిగామని, భవిష్యత్తులో కూడా అడుగుతామని అన్నారు. కానీ, ఇప్పుడు 26 మంది అమాయకులు చనిపోయారని, ఇలాంటి సమయంలో రాష్ట్ర హెూదా ఇవ్వండని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ప్రజలు తమకు మద్దతిస్తే తీవ్రవాదం, ఉగ్రవాదం అంతమవుతాయని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఇది అందుకు ఆరంభమని చెప్పారు. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదని అన్నారు. తాము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలమని, కానీ, తమకు ప్రజల మద్దతు అవసరమనిని అబ్దుల్లా అసెంబ్లీలో చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా తాను వారిని కాపాడలేకపోయానని అన్నారు. కాగా ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఒక్కొక్కరిని మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. మృతుల్లో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ ఉన్నారు.

# ఖజానా ఖాళీ చేసి మాపై నిందలా?

-మొదటిపేజీ తరువాయి

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారు" అని రేవంత్ హెచ్చరించారు.



**జానారెడ్డితో సీఎం భేటీ..**

జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ చర్యలపై రేవంత్‌రెడ్డి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రేవంత్‌రెడ్డితో నిన్న(ఆదివారం) శాంతి చర్చల కమిటీ భేటి అయింది. ఈ భేటిలో రేవంత్‌రెడ్డి దృష్టికి పలు కీలక విషయాలను నేతలు తీసుకువచ్చారు. సామాజిక కోణంలోనే నక్సలిజాన్ని చూస్తామని రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయడానికి తమ కేబినెట్‌లోని మంత్రులతో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయానికి వస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్య...**

మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల అంశంగా చూడమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సామాజిక అంశంగానే మావోయిస్టుల సమస్యను చూస్తామని చెప్పారు. కాగా ఇవాళ(సోమవారం) మాజీ మంత్రి జానారెడ్డి ఇంట్లో శాంతి చర్చలపై సమావేశం జరిగింది. శాంతి చర్చలపై సీఎం రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో ఫోన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గతంలో శాంతి చర్చల సమయంలో ఉమ్మడి ఏపీ పార్టీ ఇన్‌చార్జిగా దిగ్విజయ్ సింగ్ ఉన్నారు. ఈ సమావేశం అనంతరం శాంతి చర్చలపై మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలో శాంతి చర్చలు జరిగినప్పటి విషయాలను అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఈ విషయంపై కేకే, జానారెడ్డి, దిగ్విజయ్ సింగ్‌లతో చర్చించినట్లు తెలిపారు. జాతీయ పార్టీలో జాతీయ విధానం ఉంటుందని స్పష్టం చేశారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

**ఆ తర్వాతే ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం...**

కగార్‌పై తమ పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి మించిన యోధురాలు లేరని ప్రశంసించారు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరాగాంధీదేనని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని ఆరోపణలు చేశారు. తనకు ,రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని ఉద్ఘాటించారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీంలు ఏ రాష్ట్రంలోనూ అమల్లో లేవని తెలిపారు. ఎన్నికలకు చివరి 6 నెలలు తన పాలనపై చర్చ జరుగుతుందని అన్నారు. నిన్నటి వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**కేసీఆర్‌పై ఫైర్...**

పిల్లగాళ్లు అని కేసీఆర్ అన్నారని... మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ స్పీచ్‌లో పస లేదని విమర్శించారు. సంవత్సరన్నర నుంచి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకు వచ్చామని... ఇప్పుడు వాటన్నింటిని సమీక్షిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను ఇంకా ఇరవై ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను చట్టప్రకారమే నడుచుకుంటానని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తప్పు చేసిన నేతలను అరెస్ట్ చేయమని ప్రజల నుంచి తమకు డిమాండ్ వస్తోందని చెప్పారు. తాను కమిట్మెంట్ ఇస్తే చేసి తీరుతానని అన్నారు. గతంలో అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పానని... అలాగే ఆయనకు ఇప్పించానని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డామని.. స్పీడప్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాన్ని స్ట్రీమ్ లైన్ చేశామన్నారు. ఆప్షన్ లేకనే కొంతమంది అధికారులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఉన్నపళంగా తీసేస్తే పాత విషయాలన్నీ తెలిసేది ఎలా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే

-మొదటిపేజీ తరువాయి

నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ. 1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు.



**కేసీఆర్.. సోనియా ఆశీస్సులు తీసుకోలేదా?: కోమటిరెడ్డి**

'తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా?' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ. 10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు.

# మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ వేదిక మరోసారి ఉత్కంఠకు కేంద్రబిందువైంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వరంగల్‌లో నిర్వహించబోయే సభ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన రేకెత్తిస్తోంది. కేసీఆర్ ఏం మాట్లాడతారు, ఎలాంటి రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తారనే టెన్షన్ కాంగ్రెస్ శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు, 'వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే' అని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌ను సవాల్ చేశారు. అదే సమయంలో, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, 'కేసీఆర్ అందరి నెత్తిమీద రూ.2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వివాదాస్పద వ్యాఖ్య చేసి, రాజకీయ చర్చలను మరింత రసవత్తరం చేశారు. బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించబోయే కేసీఆర్ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారింది. కేసీఆర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తి, కొత్త హామీలతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనం వీడి, సభల ద్వారా ప్రజల్లోకి వెళ్తుండటం కాంగ్రెస్ నాయకులను కలవరపెడుతోంది. కేసీఆర్ గతంలో తన వాగ్ధాటితో ప్రజలను సమర్థవంతంగా ఆకర్షించిన చరిత్ర ఉంది. ఈ సభలో కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీ వైఫల్యం, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై విమర్శలను కేసీఆర్ ప్రధాన అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. బీఆర్ఎస్ నాయకు లు ఈ సభను బోనాలు, బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉత్సవాలతో పోల్చుతూ, ప్రజలు భారీగా హాజరవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ, 'కేసీఆర్ అందరి నెత్తిమీద 2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక భారం గురించి సూచిస్తూ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అప్పు 2014లో 75,577 కోట్ల నుంచి?2023 నాటికి 7 లక్షల కోట్లకు పెరిగిందని ఆరోపిస్తున్నారు. మైనంపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మైనంపల్లి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మ్యాకల నర్సింగ్‌రావుపై పోలీసులు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి, దీనిపై కేటీఆర్ స్పందించి నర్సింగ్ రావుకు అండగా నిలిచారు. మరోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి, 'టెన్షన్ పడవద్దు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. హరీశ్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతూ, బీఆర్ఎస్ ఇంకా రాజకీయంగా బలంగా ఉందని సందేశం ఇస్తున్నాయి. కేసీఆర్ సభ ద్వారా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆరు గ్యారంటీల విమర్శ: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీలో వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రధాన ఆయుధంగా ఉపయోగించనుంది. కేసీఆర్ వరంగల్ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త రణరంగానికి నాంది పలకనుంది. మైనంపల్లి రోహిత్ వివాదాస్పద వ్యాఖ్యలు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హరీశ్‌రావు ధీమా, కేటీఆర్ సామాజిక మాధ్యమ వ్యూహం, కేసీఆర్ రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ అధికార పీఠం వైపు అడుగులు వేస్తోంది. అదే సమయంలో, కాంగ్రెస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాలను రూపొందించాల్సి ఉంది. కేసీఆర్ సభ ఒక రాజకీయ సందేశం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చే భరోసా మరియు కాంగ్రెస్‌కు హెచ్చరిక కూడా. రాబోయే రోజుల్లో ఈ రాజకీయ చర్చలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో చూడాలి



## కేకే 1 డిస్పెన్సరీలో పరికరాలు సమకూర్చండి

**సిఎంఓ కార్పొరేట్ కు ఏఐటీయూసీ నాయకుల వినతి**



**మందమర్రి,ఏప్రిల్28(సూర్య రేఖ)** కేకే 1 డిస్పెన్సరీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి,కార్మికుల సౌకర్యార్థం రక్త పరీక్షల నిర్ధారణ పరికరాలు సమకూర్చాలని మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లారు.నూతనంగా సిఎంఓ కార్పొరేట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కిరణ్ రాజ్ కుమార్ మందమర్రి ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరీనీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ..ఏరియాలోని కార్మికులు,వారి కుటుంబాల సౌకర్యార్థం ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరీ లో ఫిజియోథెరపీ ఏర్పాటు చేయాలని,అదేవిధంగా అన్ని రకాల రక్త పరీక్షలు నమూనాల పరీక్షలు చేసేందుకు సంబంధించిన పరికరాలు హాస్పిటల్ లో సమకూర్చాలని కోరారు.అందుకు సీఎంఓ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,ఏరియా నాయకులు పి బాణయ్య,ఆంటోని దినేష్,బండారి రాజేశం ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,ప్రభాకర్ శర్మ,కలువల శ్రీనివాస్,ప్రేమ్ లాల్,బండి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో పనిచేస్తున్న సివరేజ్ కార్మికులకు జీతాలు ఇప్పించాలి

**- జిఎంను కలిసి వినతి పత్రం అందజేసిన వాటర్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు పులిమామిడి నారాయణ**



**ఉప్పల్,ఏప్రిల్28(సూర్యరేఖ):** ఉప్పల్ జలమండలి పరిధిలో పనిచేస్తున్న సివరేజ్ కార్మికులకు జీతాలు ఇప్పించాలని వాటర్ వర్క్స్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు పులిమామిడి నారాయణ ఆధ్వర్యంలో ఉప్పల్ జిఎంను కలిసి జీతాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మికులకు సబ్బులు,నూనెలు రావడం లేదని జియం వద్ద ఆవేదన వ్యక్తంచేశారు.టోపీలు కూడా ఇవ్వకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నిర్ధాక్షిణ్యంగా పని చేయిస్తున్నారనే విషయం జనరల్ మేనేజర్ దృష్టికి తీసువెళ్లారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ కిరణ్,డివిజన్ అధ్యక్షుడు బాబు,యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బాలరాజు శ్రీనివాసరెడ్డి శ్రీకాంత్ సిద్ధిరాములు,సుధాకర్,కృష్ణ,ఉపేందర్,డివిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో బడుగు,బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



**మంచిర్యాల,ఏప్రిల్28(సూర్య రేఖ)** బడుగు,బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంచిర్యాల జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఏదునూరి రమేష్,జిల్లా నాయకులు జనంపెల్లి వెంకటేష్ నందిపాటి రాజు,బిసి,ఎస్సి,ఎస్టి,జేఏసీ నాయకుడు మాదాసు రాజు డిమాండ్ చేయడం చేశారు.సామాజిక న్యాయకోణంలో ఇందిరమ్మ ఇండ్లు పతకం అమలు చేయాలని నిజమైన అర్హులను గుర్తించి వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని,నిబంధనలకు విరుద్ధంగా అధికారులు కానీ నాయకులకు కానీ అక్రమాలకు పాల్పడితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు.

## కేసీఆర్ సభ సక్సెస్

**ఉద్యమకారులు రెడ్డి మల్లేష్**



**కామారెడ్డి,ఏప్రిల్28(సూర్య రేఖ)**ఆదివారం జరిగిన వరంగల్ సభ సూపర్ సక్సెస్ అయిందని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రెడ్డి మల్లేష్ అన్నారు.వరంగల్ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్పై వ్యతిరేకత ఉండటంతో ఈ సభకు లక్షలాదిమంది ప్రజలు తరలి వచ్చారని మల్లేష్ తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నల్లమడుగు సురేందర్ నాయకత్వంలో మరోసారి భారత రాష్ట్ర సమితి జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.

## అసదుల్లా షరీఫ్ కు ఘనంగా వీడ్కోలు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 28 (సూర్య రేఖ) :** మంచిర్యాల జిల్లా లక్షిటిపేట్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న జడ్జి మొహమ్మద్ ఆషాదుల్లా షరీఫ్ బదిలీపై వెళ్తుండటంతో సోమవారం లక్షట్ పేట స్థానిక న్యాయవాదులు,బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా,గౌరవంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జడ్జ్ అసదుల్లాషరీఫ్ మాట్లాడుతూ..తాను ఇక్కడ జడ్జిగా పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని,ఎన్నో అనుభవాలను నేర్చుకోగలగాననీ నేరస్తులకు శిక్ష విధించేటప్పుడు రాజ్యాంగబద్ధంగానే వ్యవహరించాలని,శిక్ష విధించేటప్పుడు ఎలాంటి రాజకీయాలకు,ప్రలోభాలకు తలగకుండా న్యాయం జరిగేటట్టు న్యాయవాదులు వ్యవహరించాలని ఆయన అందరికీ సూచించారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

**తహశీల్దార్ రజనీకుమారి**



**రామాయంపేట,ఏప్రిల్28(సూర్య రేఖ)** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమమని రామాయంపేట మండల తహశీల్దార్ రజనీకుమారి తెలిపారు.రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండల తహశీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పలు సమస్యల మీద దరఖాస్తులను అందజేశారని తెలిపారు.వాటిని పరిశీలించి త్వరలో ప్రజలకు పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల సమస్యల కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు మండల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు



**శివంపేట,ఏప్రిల్28(సూర్య రేఖ)** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ యాసంగి వడ్ల కేంద్రాలను సోమవారం శివంపేట మండలంలోని పలు గ్రామాల్లో చెన్నాపూర్,చిన్న గొట్టిముక్కల,ఎదులాపూర్,చెంది గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.రైతులకు ఎదురవుతున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939-2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలిసారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవరావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్



పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధిలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజీనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంతకాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

# సజీవ సాక్ష్యాలు.. మైదం చంద్రశేఖర్ చిత్రాలు

"చంద్ర" పేరుతో దేశ విదేశాలలో పేరెన్నిక గన్న అపురూప చిత్రకారుడు, శిల్పి, కార్టూనిస్టు మైదం చంద్రశేఖర్. కళ్లకు కనిపించిన, కళ్ల ముందు కదలాడిన ఊహలకు జీవం పోసి, గీసే గీతలతో అద్భుత సృష్టి చేయడానికి అనర్హమైనది ఏదీ లేదని నిరూపించిన ప్రతిభాశాలి చంద్ర. చంద్ర 1946, ఆగష్టు 25వ తేదీన వరంగల్ జిల్లా, నర్సింహులపేట మండలం, పెద్దముప్పారం గ్రామంలో సోమలక్ష్మి, రంగయ్య దంపతులకు జన్మించారు. 1955లో హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ పాఠశాలలో మెట్రిక్ వరకు చదివారు. సైఫాబాద్ సైన్స్ కళాశాలలో పి.యు.సి (ప్రీ యూనివర్శిటీ కోర్స్) పూర్తి చేశారు. తర్వాత ఫైన్ ఆర్ట్స్‌లో పట్టభద్రులు అయినారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో ఆర్టిస్ట్ కమ్ డిజైనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. బాపు తర్వాత ఆ స్థాయిలో విరివిగా వార, మాస పత్రికలకు బొమ్మలు గీసిన ఖ్యాతి చంద్రకే దక్కుతుంది. ఒకనాడు ఏ ఇంట చూసినా సాహిత్య గ్రంథాలు, నవలలు, కథల పుస్తకాలు దర్శనం ఇవ్వగా, అనంతర కాల గమనంలో పత్రికలు ప్రజలకు చేరువై, చదువరుల నిత్య జీవితాలలో మమేకం కావడంతో వాటిలో తాను బొమ్మలు వేయడంలో సాధనచేసి, భావాత్మకమైన రేఖాచిత్ర కళలో తన దైన ప్రత్యేక ముద్రవేశారు. చంద్ర. తొలిరోజుల్లో బాపు అడుగుజాడల్లో నడిచిన చంద్ర ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన కొన్ని వేల కథలకు చిత్రాలను సమకూర్చారు. ఎన్నో పుస్తకాలకు ముఖచిత్రాల రూప కల్పన



చేశారు. వేలకొద్దీ కార్టూనులు గీశారు. చిత్రకళ మీద వ్యాసాలు, సమీక్షలు, కవితలు... అలాగే చంద్ర దాదాపు 150 కి పైగా కథలు రాసి, వివిధ పత్రికలలో ప్రచురించారు. ఆయన మొదటి కార్టూను 1959లో ఆంధ్రపత్రికలో, మొదటి కథ 1961లో ఆంధ్రప్రభలో అచ్చయ్యాయి. ఇతడు జ్యోతి, యువ మాసపత్రికలలో ఆర్టిస్టుగా పనిచేశారు. స్వాతి మాసపత్రిక, మయూరి వారపత్రిక, పుస్తక ప్రపంచం మాసపత్రికలలో సంపాదక వర్గంలో పనిచేశారు. 1970 నుండి 1976 వరకు విప్లవ రచయితల సంఘంలో సభ్యుడుగా ఉన్నారు. విరసం కళాకారుడిగా ఎమర్జెన్సీ సమయంలో జైలుశిక్షను అనుభవించారు. ఇరవై సినిమాలకు, ఆరు డాక్యుమెంటరీ చిత్రాలకు కళాదర్శకుడిగా పనిచేశారు. రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇంద్రధనుస్సు, వెన్నెలవేట మొదలైన టి.వి.సీరియల్స్‌కు దర్శకత్వం వహించారు. చంద్ర వేసిన బొమ్మలు పాత్రలనే కాక ఆ పాత్రల లోతుల్లోని మానసిక ఆనందాల్ని, అంతరంగాల అల్లకల్లోలాల్ని, సంఘర్షణల్నీ చెబుతాయి. కను చూపుల ద్వారా గ్రహించిన దృశ్యాలను, మానస రూపాలను, చేతి మునివేళ్లతో అలవోకగా కుంచెతో జాలు వారించి, సజీవాలుగా, అగణిత రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలను చిత్రీకరించి, అజరామరాలుగా చంద్ర తీర్చి దిద్దారు. కళా ప్రేమికుల మనో ఫలకాలపై చెరిగిపోని జ్ఞాపకాలుగా మిగిల్చారు. నాలుగు దశాబ్దాల పాటు నలుపు తెలుపులో ఇలస్ట్రేషన్స్, రంగుల్లో బొమ్మలు, కార్టూన్లు, పెయింటింగ్స్, గ్రీటింగ్ కార్డులు, లోగోలు గీసిన చంద్రకు దేశ విదేశాలలో ఉన్న అభిమానులకు లెక్కే లేదు. వేల సంఖ్యలో నవలలకు కవర్ పేజీలు వేశారు. దశాబ్దాల పాటు వార ప్రతికలకు పండగ ప్రత్యేక సంచికల్లో కవర్ పేజీలు గీశారు. ఓపెన్ యూనివర్శిటీలో ఆయన పాఠాలు కూడా చెప్పారు. ప్రముఖ డైరెక్టర్ బి. నరసింగ రావుతో ఉన్న అనుబంధంతో ఆయన చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేయడమే కాకుండా కొన్ని సినిమాలలో నటించారు. మరికొన్ని చిత్రాలలో అతిథి పాత్రలు సైతం పోషించిన చంద్ర, టీవీ సీరియల్స్ ను డైరెక్ట్ చేశారు. గత కొంతకాలంగా చంద్ర నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, తాజాగా కరోనా బారిన కూడా పడ్డారు. మదర్ థెరిసా రీహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ గత సంవత్సరం ఏప్రిల్ 29న రాత్రి మృతి చెందారు.

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవివర్మ

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి.1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి లయన్స్ అంతర్జాతీయ అవార్డు










**రామాయంపేట,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యుడిగా లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి 35 సంవత్సరాలుగా ఆర్తుల సేవయే పరమావధిగా అన్ని రకాలుగా సేవలందిస్తూ గత రెండున్నర దశాబ్దాలుగా రక్త అవయవ దానాలకు కృషి చేయడం జరుగుతుంది.అత్య వసర పరిస్థితులలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,రక్త అవయవ దానాల ప్రచారానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా యువతి,యువకులకు అవగాహన కల్పిస్తూ, వృద్ధులకు ఆపదలో ఉన్నవారికి అన్ని రంగాలలో సేవలందిస్తున్న లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫ్రబ్రయిషీయో అలివేరా అభినందిస్తూ లయన్స్ అత్యంత ప్రతిష్టాకరమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్షిప్ మెడల్ను,లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి.బాబురావు కానిస్టిట్యూషనల్ ఏరియా లీడర్ ఆర్.సునీల్ కుమార్ అభినందిస్తూ ఆదివారం సాయంత్రం హైదరాబాద్ షామీర్పేట్ లోని ఎస్.ఎన్.ఆర్ పుష్ప కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని 8 లైన్స్ జిల్లాల నుండి పాల్గొన్న లయన్స్ ప్రతినిధులు పాల్గొన్న “మల్టీకాన్ కన్వెన్షన్” లో అవార్డును ప్రధానం చేశారు. కాగా రాజశేఖర్ రెడ్డి 54 మార్లు రక్తదానం చేసి ప్రాణాపాయకర స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేస్తున్నారని,రక్తదాన శిబిరంలను నిర్వహిస్తూ, అవయవ దానంల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మారుమూల గ్రామాలలో సైతం అవయవ దానానికి ప్రజలను సంసిద్ధం చేస్తున్నారని అన్నారు.లయన్స్ ఏరియా కాన్స్టిట్యూషనల్ లీడర్ లయన్ రుమాళ్ళ సునీల్ కుమార్ మాట్లాడుతూ...రక్త అవయవదానాలపై రాజశేఖర్ రెడ్డి కృషి అభినందనీయమని,గతంలో కూడా ఉత్తమ సేవలు అందించి నందులకు రాజశేఖర్ రెడ్డికి పలుమార్లు అవార్డులు అందుకున్నట్లు గుర్తు చేశారు.మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమాన్ల రాజారెడ్డి మాట్లాడుతూ... ప్రతి మాసం గోడపత్రిక,కరపత్రంల ద్వారా రక్త అవయవ దానాల ప్రచారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు రాజశేఖర్ రెడ్డి రూపొందించిన గోడపత్రికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది లయన్స్ జిల్లాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,యువతి,యువకులను ప్రోత్సాహ పరుస్తున్నారని గవర్నర్ లయన్ నగేష్ పంపాటి అన్నారు.లయన్స్ జిల్లా 320-డి గతంలో కూడా రక్త,అవయవ దానాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించి రక్తా,నేత్ర అవయవ దానాలకు,కరపత్రంల ద్వారా గోడపత్రికల ద్వారా యువతి యువకులకు ప్రజలకు అవయవాల ప్రాముఖ్యత,ఆవశ్యకతపైన అవగాహన ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా రక్త అవయవ దానాలకు ప్రజలు ముందుకు వస్తున్నారని లయన్ ఏ.అమర్నాథ్ రావు అన్నారు.లయన్ ఎమ్.విజయలక్ష్మి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ రామాయంపేట. రెడ్ క్రాస్ మెదక్ శాఖ సభ్యులు,రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాల ద్వారా రోగులకు,వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఆర్తులకు అన్ని రంగాలలో సేవలందిస్తున్నాయని అన్నారు.సేవలను ఇంకా విస్తృత పరిచి ప్రజలకు సేవా కార్యక్రమాలను అధికంగానిర్వహించాలని లయన్ డి.నరసింహారాజు తెలిపారు.2024 - 25 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో లయన్స్ ఉత్తమ సేవలందించారని, ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డికి అప్పగించిన రక్త అవయవ దానంలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని లయన్స్ నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ 2024- 25 లయన్స్ సంవత్సరం జిల్లా 320-డిలోని లయన్స్ సభ్యులు “ఎంపవర్” నినాదంతో కార్యక్రమాలను నిర్వహిస్తూ,35 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్, రామాయంపేట,రెడ్ క్రాస్ మెదక్ సంస్థల ద్వారా పరిసర ప్రాంతాలలో అన్ని విషయాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా రక్త,అవయవదానాల అవగాహనకు యువతి యువకులకు మారుమూల గ్రామస్తులకు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు,లయన్స్ జిల్లా 320-డిలోని నిజామాబాద్,కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ హైదరాబాద్ రంగారెడ్డి, మేడ్చల్, మెదక్ సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలలో సామాజిక మాధ్యమాలు,పత్రికలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి నందులకు లయన్స్ నాయకులు బీ.వి బన్సల్,జి.ఆర్ సూర్య రాజ్ సి. ప్రకాశరావు,గంప రమేష్,ఎం. నాగరాజు,ఆసపల్లి శ్రీధర్,వెంపటి మధు,కే.సూర్య నారాయణ,ఇవి రమణ,రామ్ ఫనిధర్ రావు,కరుణాకర్,జనార్దన్ రెడ్డి, ప్రఫుల్ కుమార్, రమణారెడ్డి,తో పాటు పలువురు నాయకులు కొనియాడారు.

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు





**కామారెడ్డి,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి పురస్కారాన్ని గోదావరిఖనిలో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ. కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధితో 200 మంది బాధపడుతున్నారని,వారు చికిత్స నిమిత్తమై హైదరాబాద్,నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని,వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 2500 యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసి నందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్,సహకరిస్తున్న రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదింటి ఆడపడుచు పెళ్లికి బియ్యం అందజేసిన అయిత పరంజ్యోతి

**చేగుంట,ఏప్రిల్28(సూర్య రేఖ)** మెదక్ చేగుంట మండల కేంద్రానికి చెందిన గిరికల మాధవి రమేష్ కూతురు వివాహం కోసం తన వంతు సాయంగా ప్రముఖ సంఘ సేవకులు,వాసవి క్లబ్ జోన్ చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు సొసైటీ డైరెక్టర్ రఘు రాములు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్,అమాలీ సంఘం అధ్యక్షులు సోమ వెంకటేష్,మాజీ వార్డ్ మెంబర్ పొట్టి సత్యయ్య,సోమరాజు గిరికల రమేష్,మాధవి తదితరులు పాల్గొన్నారు.



## నేడు పరిగి కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు..



**పరిగి,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టాన్ని రైతులకు ప్రజలకు,అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మండలాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో మంగళవారం భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని పరిగి మండల తాహసిల్దార్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్న 2:00 గంటలకు జరుగుతుందని,భూభారతి చట్టంలోని వివిధ అంశాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించడం జరుగుతుందని పరిగి తాహసిల్దార్ తెలిపారు

## మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి పనులకు రూ.1.74 లక్షల నిధులు మంజూరు..

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు..



**ఉప్పల్,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ అభివృద్ధి కొరకై సుమారు కోటి 74 లక్షల నిధులు మంజూరయ్యాయి.నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రూ 64 లక్షలతో బీటి రోడ్ కార్పెటింగ్,బీరప్పగడ్డ నుండి మల్లాపూర్ ఇండస్ట్రీ, మనిక్ చంద్ వరకు,రూ. 35 లక్షలతో వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులు,రూ 30 లక్షలతో బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు రూ 45 లక్షలతో సింగం చెరువు తండా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల కప్పరా సాయికిరణ్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు..

ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




**ఉప్పల్,ఏప్రిల్ 28(సూర్యరేఖ):** ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000-2001 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఉప్పల్ ఎస్.వి.ఎం.హొటల్ లో ఘనంగా జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి,మారయ్య, శ్రీశైలం,అనంతరెడ్డి,సుదర్శన్,పద్మావతి,పద్మ,సంధ్య రాణి తదితరులు పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని.విన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. 'గుర్తుకొస్తున్నాయి..25 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు.. భావోద్వేగ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి.

# 3మే నుండి 5 వరకు నల్లపోచమ్మ,తుల్జాభవాని దేవాలయ వార్షిక వార్షికోత్సవ వేడుకలు





**మెహిదీపట్నం,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ,సంజయ్ నగర్ లోని శ్రీ నల్లపోచమ్మ,తుల్జాభవాని దేవాలయ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ షష్ఠి, సప్తమి,అష్టమి 3 మే నుండి 5 వరకు త్రయాన్నిక దీక్షా కార్యక్రమాలు జరుగునని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమములు 3న-ఉదయం గణపతి పూజ పుణ్యవచనం రక్షాబంధనం దీక్షాదారణ అంకురారోపణ మండపారాదన.సాయంత్రం హొమగుండ ప్రవేశం గణపతి లక్ష్మి గణపతి నవగ్రహ,దుర్గా హొమాలు,జయాది హొమాలు నీరాజన మంత్ర పుష్పాములు తీర్థప్రసాద వితరణ.4న-ఉదయం గణపతి పూజ కర్మణ పుణ్యవచనం,మండప పూజ,దుర్గా సూక్తి పారియణ మహాలింగార్చన శ్రీచక్రార్చన. సాయంత్రం గణపతి,లక్ష్మిగణపతి,నవగ్రహ నక్షత్ర దుర్గా సహిత ఆలయ దేవతా హొమాలు జయాది హొమాలు,నీరాజన మంత్రపుష్పాములు తీర్థప్రసాద వితరణ.5న-ఉదయం గణపతి పూజ కర్మణ పుణ్యవచనం,విశేష అభిషేకం, అలంకరణ పూర్ణాహుతి,కలశోద్యాసన, కుంబాభిషేకం బలిహరణ తీర్థప్రసాద వితరణ,వేద ఆశీర్వచనం సాయంత్రం అమ్మ వారి ఊరేగింపు.6న-మధ్యాహ్నం 1-01 గం?లకు అన్న ప్రసాదము వితారణ ఇత్యాది కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ సభ్యులు సుదర్శన్ నర్సింగరావు శ్రీనివాసరావు సత్యం,రాజు,వంశీ,లు తెలిపారు.


## 3మే నుండి 5 వరకు నల్లపోచమ్మ,తుల్జాభవాని దేవాలయ వార్షిక వార్షికోత్సవ వేడుకలు







**మెహిదీపట్నం,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ,సంజయ్ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ,తుల్జాభవాని దేవాలయ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ షష్ఠి,సప్తమి,అష్టమి 3 మే నుండి 5 వరకు త్రయాన్నిక దీక్షా కార్యక్రమాలు జరుగునని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమములు 3న-ఉదయం గణపతి పూజ,పుణ్యవచనం రక్షాబంధనం దీక్షాదారణ అంకురారోపణ మండపారాదన. సాయంత్రం హొమగుండ ప్రవేశం గణపతి లక్ష్మి గణపతి,నవగ్రహ,దుర్గా హొమాలు జయాది హొమాలు,నీరాజన మంత్ర పుష్పాములు తీర్థప్రసాద వితరణ.4న-ఉదయం గణపతి పూజ కర్మణ పుణ్యవచనం,మండప పూజ,దుర్గా లోసూక్తి పారియణ మహాలింగార్చన శ్రీచక్రార్చన. సాయంత్రం గణపతి లక్ష్మిగణపతి నవగ్రహ నక్షత్ర,దుర్గా సహిత ఆలయ దేవతా హొమాలు జయాది హొమాలు,నీరాజన మంత్రపుష్పాములు తీర్థప్రసాద వితరణ.5న-ఉదయం గణపతి పూజ,కర్మణ పుణ్యవచనం విశేష అభిషేకం, అలంకరణ పూర్ణాహుతి కలశోద్యాసన కుంబాభిషేకం బలిహరణ తీర్థప్రసాద వితరణ వేద ఆశీర్వచనం సాయంత్రం అమ్మ వారి ఊరేగింపు. 6న-మధ్యాహ్నం 1-01 గం?లకు అన్న ప్రసాదము వితారణ ఇత్యాది కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ సభ్యులు సుదర్శన్ నర్సింగరావు శ్రీనివాసరావు సత్యం రాజు వంశీలు తెలిపారు.


# ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్

**నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య**



**మంచిర్యాల,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ నియామకమయ్యారు. సోమవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నియామక పత్రాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ స్థాయిలో పని చేస్తున్న ఏకైక సంఘమని,16 రాష్ట్రాల్లో విస్తరించి అణగారిన వర్గాలకు అండగా నిలుస్తుందని అన్నారు.దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీని నిర్మాణం చేసేందుకు కమిటీలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఐడియాలజీ గ్రామ గ్రామాన తీసుకెళ్లేందుకు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నరేష్ ను నియమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు ఎస్.వరుణ్ కుమార్,జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య,రాష్ట్ర అధ్యక్షుడు కాడారం అరుణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంను జిల్లాలో పటిష్టం చేసి భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ఎస్సి,ఎస్టి,బిసీ, మైనారిటీల ఐక్యతకు కృషీ చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్,సీనియర్ జర్నలిస్ట్ బొంకూరు మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,కాంపెల్లి సతీష్ సీనియర్ నాయకులు రాజన్న,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు,జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలనీ అధ్యక్షుడిగా గూడూరు రమేష్ గౌడ్ ఎన్నిక



**ఉప్పల్,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** ఉప్పల్ సీతారామ కాలనీ అధ్యక్షుడిగా గూడూరు రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ మేరకు హొరాహొరీగా జరిగిన ఎన్నికల్లో రమేశ్ గౌడ్ 64 ఓట్ల తో తన ప్రత్యర్థి బజారు జగన్ గౌడ్ పై విజయం సాధించారు.ఎన్నికల అధికారులుగా పల్లె రాజ్ కుమార్ గౌడ్,కేదారి ప్రమోద్ వెంకటేశం అప్పారావు లు వ్యవహరించారు ఎన్నికల్లో రమేష్ గౌడ్ కు 136 ఓట్లు రాగా తన ప్రత్యర్థి బజారు జగన్ గౌడ్ కు 72 ఓట్లు వచ్చాయని,ఒక ఓటు చెల్లలేదని కమిటీ నేతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ మాట్లాడుతూ...కాలనీ అభివృద్ధి కోసం పాటుపడతానని పేర్కొన్నారు. కాలనీలోని పెద్దలందరినీ కలుపుకుపోయి అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ గౌడ్ ను కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సౌత్ స్వరూప్ నగర్ లో కొవ్వొత్తుల ర్యాలీ..



**ఉప్పల్,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా గార్లపల్లి మహేశ్వర్ ఆధ్వర్యంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ నుండి ఉప్పల్ బస్టాండ్ వెంకటేశ్వర కమాన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదం,హింసకు వ్యతిరేకంగా ఐక్యత,శాంతిని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.తమ దైనందిన జీవితంలో శాంతి, సహనాన్ని ప్రోత్సహిస్తామని,అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో ఉప్పల్ ఎస్ఐ.చిరంజీవి,లేతాకుల రఘుపతిరెడ్డి,బర్ల కృష్ణ గార్లపల్లి శివప్రసాద్,మెరుగు కృష్ణయ్య,నామ విశ్వనాథ్,కరుణాకర్,శ్రవణ్ కుమార్ శివకృష్ణగౌడ్,సురేష్,నామ కార్తీక్ లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంధ్రుల అన్నపూర్ణాదేవి డొక్కా సీతమ్మకు ఘన నివాళులర్పించిన కేంసారం సరళ..



**మెహిదీపట్నం,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)**తూర్పుగోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాలలో నిత్యాన్నదాతగా,ఆంధ్రుల అన్నపూర్ణాదేవి గానూ ప్రసిద్ధి చెందిన వ్యక్తి డొక్కా సీతమ్మ యాని కొనియాడుతు ఆమె వర్ధంతి సందర్భంగా బీజేపీ మహిళమోర్చ లంగర్ హౌజ్ డివిజన్ అధ్యక్షురాలు కేంసారం సరళ ఘన నివాళులు ఆర్పించారు.ఈ సందర్భంగా కేంసారం సరళ మాట్లాడుతు...గోదావరి డెల్టా ప్రాంతంలోని లంకల గన్నవరం అని పిలువబడే ఊరిలో ఇల్లాలుగా ప్రవేశించిన ఈమె ఆ ప్రాంతములలో తరచు వచ్చే వరద కారణంగానూ అతివృష్టి,అనావృష్టిల కారణంగానూ పలు ఇబ్బందులకు గురయ్యే ఆ ప్రాంత గ్రామాల పేదలను ఆదుకొంటూ వచ్చిన వారికి లేదనకుండా నిత్యాన్నదానం జరిపిన మహాఇల్లాలు అని, 'అన్నమో రామ చంద్రా' అన్నవారి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు అన్నారు. ఈమె చదువు సంధ్యలు లేని సాధారణ స్త్రీ యని,తాను అన్నదానంచేసి విశ్వమానవతకు అద్దం పట్టిన మహిళామణి అన్నారు.భారతీయ సాంప్రదాయంలో 'అన్నం పరబ్రహ్మ స్వరూపమ్ 'అని పేర్కొనడం మనం వింటున్నాం.అన్నదానానికి మించిన దానంలేదని విశ్వసించి,ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా 'అతిథి దేవోభవ' అన్నపదానికి ఉదాహరణగా నిలిచిన గొప్ప వ్యక్తి డొక్కా సీతమ్మ యాని కేంసారం సరళ కొనియాడారు.

# మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు





**మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డులు అందుకున్న జిల్లా జర్నలిస్టులు రవికిరణ్,మహమ్మద్ ఖాసీం, క్రాంతి కుమార్,లు**

**మందమర్రి,ఏప్రిల్ 27(సూర్యరేఖ)** ప్రజల సమస్యలను,సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 ను అందుకోవడంతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్,మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం,జాడ క్రాంతి కుమార్,లకు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ వీరికి మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 ను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్ మహమ్మద్ ఖాసీం,క్రాంతి కుమార్,లు మాట్లాడుతూ...ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచిందని,సమస్యలపై పోరులో జర్నలిస్టులు పటిష్టంగా ఉంటేనే మిగతా వ్యవస్థలు స్పృహతో పని చేస్తాయని స్పష్టం చేశారు. బాహ్య ప్రపంచంలోని సమాచారాన్ని ఒడిసిపట్టి వార్తలతో సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులని అన్నారు.ప్రశ్నించే గొంతుకై,వాస్తవ పరిస్థితులను వెలికి తీసి న్యాయంగా ప్రజలకు సమాచారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు,స్థానిక ప్రజలు వీరిని అభినందించారు.

## కాప్రాలో కాంగ్రెస్ కొవ్వొత్తుల ప్రదర్శన.. పహల్గాం దాడి మృతులకు నివాళి

**ఉప్పల్,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఉగ్ర మూఖల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మృతులకు నివాళిగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాప్రాలో భారీ ఎత్తున కోవతులా ప్రదర్శన చేపట్టారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్యగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉగ్ర మూఖలు చేసిన చీకటి దాడిలో అమాయకులు మృతి చెందారన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.దొంగ దెబ్బ తీసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగ సాషు, టిల్లు యాదవ్,మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి, అంజిరెడ్డి సీతారాం రెడ్డి,ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్




కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్,ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీ సెల్ పత్తి కుమార్,యాదగిరి గౌడ్,అజీజ్ పెద్ది నాగరాజు, సంకు శ్రీకాంత్,లింగం,గోపాల్ యాదవ్ బాబురావు, మల్లారెడ్డి,రాకేష్ యాదవ్ సత్యనారాయణ,శ్రీహరి, నరేందర్ గౌడ్ వినోద్ శ్రీధర్ రెడ్డి,సాయి యాదవ్, నాగరాజ్ యాదవ్ సతీష్ యాదవ్ ప్రకాష్ రెడ్డి, అవినాష్,కొబ్బరి నాగరాజు,మచ్చా శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్ షాబుద్దీన్,సతీష్ యాదవ్ జ్యోతి,లక్ష్మి, సిద్దిక్ ప్రదీప్ అలీ,మధు,మస్తాక్,ఆకలు సంతోష్ మనోజ్ యువజన కాంగ్రెస్ కాప్రా అధ్యక్షుడు ప్రశాంత్,అరుణ్,ఇమ్రాన్,హరి,కృష్ణ, కమలాకర్,పాల్గొన్నారు.


# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోనీ పలు వార్డుల్లో చేపట్టిన రహదారుల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా,వీధి లైట్లు వంటి అభివృద్ధి పనులను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.సోమవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని,నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అధులికారులు పనులను పర్యవేక్షించి నాణ్యత లోపించకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి వార్డులో రహదారుల నిర్మాణం,డ్రైనేజీ లు నిర్మించాలని, తాగునీటి సరఫరా,వీధి లైట్లు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న పనులను



త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు ఆదేశించారు.అభివృద్ధి పనుల నాణ్యతపై రాజీపడోద్దని,ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు ఎమ్మెల్యేకు తమ అభ్యర్థనలు వినిపించాగా,ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న పెద్దలు సుల్తాన్ సాబ్ ని సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు..



**అందోల్,ఏప్రిల్ 28(సూర్యారేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామం నుండి జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సుల్తాన్ సాబ్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్,రాయికోడ్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు హపిజ్ పటేల్,లు ఘనంగా సన్మానించారు.వారికీ ఆదేవుడు అల్లా దయతో వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని ఆ భగవంతున్ని కోరారు.

## యాపల్ ప్రాంతంలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు వినతి..



**మందమర్రి,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** మందమర్రి యాపల్ ఏరియాలోని జాతీయ రహదారి 363 రోడ్డును యాక్సిడెంట్ జోన్ గా ప్రకటించి యాపల్ ప్రాంత ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వెంటనే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు యాప్రాంత వాసులు వినతి పత్రం అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో యాపల్ ప్రాంత వాసులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ...యాపల్ ప్రాంతంలోని ఐదు వార్డుల్లో సుమారు పది వేలకు పైగా జనాభా నివసిస్తున్నారని, యాపల్ ప్రాంతం నుండి బెల్లంపల్లి,మంచిర్యాల వైపుకు ఇరువైపులా నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారని,బెల్లంపల్లి వైపు వెళ్లే వారు బస్ ఎక్కాలంటే 363 జాతీయ రహదారి దాటాల్సిందేనని,ఈ రోడ్డు దాటే క్రమంలో ఇప్పటి వరకు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదాల నివారణ కోసం జిల్లాలోని ఎన్.హెచ్.పి.డి.ని కలిసి గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు 4 సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికులు జాతీయ రహదారి రోడ్డు దాటేందుకు అనువుగా ఫ్లై ఓవర్ నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎండి అబ్బాస్, ఏ.సాంబమూర్తి, వి.నర్సయ్య,ఎస్ సంతోష్ బివి. రాజిరెడ్డి జి.రవివర్మ, ఎండి.కరీం పాషా,ఎన్ శ్రీధర్,కే.తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష..

**నిజాంపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి..**



**నిజాంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)**వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన రథోత్సవ భారీ బహిరంగసభ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కార్యకర్తలను నాయకులను ప్రజలకు మంచి సందేశాన్ని ధైర్యాన్ని కలిపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు.ఈ ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి రాబోయేకాలంలో మన పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.భారీ బహిరంగ సభ విజయవంతం చేయడంలో భాగ్య స్వాములైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు నిజాంపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి,ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.బీఆర్ఎస్ పార్టీని తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు.

# భూ భారతితో రైతుల భూ సమస్యలన్నింటికీ పరిష్కారం..

## ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి

### భూభారతి చట్టంతో రైతులకు మేలు ..రైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** రైతుల భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్.చట్టం ప్రవేశ పెట్టిందని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ లోని తార కన్వెన్షన్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి రైతులు ప్రజలకు చదివి వినిపించారు. సదస్సులో పాల్గొన్న శాసన సభ్యులు మాట్లాడుతూ...భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తామని,భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని,సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతాంగానికి భరోసా నిస్తూ, భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని,భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారన్నారు.ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు,ఇతర నిపుణులతో చర్చించి భూభారతి చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిందన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా,కష్టాలను తీర్చేలా ప్రభుత్వం భూ హక్కుల చట్టం భూభారతి (ఆర్ ఓఆర్ చట్టం) తీసుకొచ్చిందని,ఇకపై భూ సమస్య ఉండవని అన్నారు.సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు.ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ లు 4,5 ప్రకారం భూరికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు.భూ విస్తీర్ణంలో మార్పులు,రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్,ఆర్డీఓ,కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు.ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని,మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో పైలెట్ ప్రాతిపదికన భూభారతి చట్టాన్ని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భూభారతి చట్టంలో అవసరమైన మార్పులు,చేర్పులు చేయనుందని వివరించారు.అనంతరం మే,జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి,భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే,విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పిదాలు చోటు చేసుకున్నాయని,తమకు సరైన న్యాయం జరగలేదని భావిస్తే,సంబంధిత రైతులు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారని,ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోపు ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.అక్కడ కూడా తగు న్యాయం జరగలేదని భావిస్తే 30 రోజుల్లోపు కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.ఈ మేరకు రెవెన్యూ కోర్టులను ప్రభుత్వం ఈ నూతన చట్టం కింద పునరుద్ధరిస్తూ,వాటి ద్వారా నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యల పరిష్కారానికి గడువును నిర్దేశించిందని సూచించారు.ఆర్డీఓ,కలెక్టర్ స్థాయిలలో రెవెన్యూ కోర్టులు వెలువరించే ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చని,సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు సైతం కల్పించారని తెలిపారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు.జిల్లా స్థాయిలో నియమించబడే న్యాయ సహాయ బృందం అప్పీలు చేసుకున్న పేద,చిన్న, సన్నకారు రైతులకు న్యాయ సలహాలు అందిస్తారని అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని,ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు,కుంటలు వంటి భూముల రిజిస్టర్,గ్రామ పహానీ,ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు.ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని,దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సుల్లో నెదర్లాండ్ ఎక్స్ మినిస్టర్ జాన్ పోర్ట్, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత్ రెడ్డి,తహసీల్దార్లు,రైతులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక..





**బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి..**

**రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్28(సూర్యరేఖ)** తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని దానిని అందిపుచ్చుకోవడానికి అంతా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పనిచేసేటప్పుడు కూడా ఉండాలన్నారు. సోమవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘటన సంరచన పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు పాపయ్య గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పని విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని డివిజన్ అధ్యక్షులైనా ఎవరైనా అందుబాటులో ఉండాలన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పట్ల మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన అభివర్ణించారు. డివిజన్ పదవులకై పోటీ పడుతున్న ఆశావాదులకు తెలియజేస్తూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.పార్టీకి కోసం కృషి చేయాలని,అందరినీ కలుపుకొని పోవాలని అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తికి సమయం ఇచ్చే వ్యక్తికి పార్టీ పదవులు ఇస్తుందని అన్నారు.క్రమశిక్షణ తప్పకూడదని తెలియజేస్తూ ఆశావాదుల పేర్లు వారి వివరాలు సేకరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు. డివిజన్ల అధ్యక్షుల కోసం పార్టీలో విపరీతమైన పోటీ నెలకొన్నదన్నారు.భవిష్యత్తులో పార్టీ మరింత బలంగా ఉంటుంది అనటానికి ఇది సంకేతం అన్నారు.పార్టీ అధ్యక్షులు అందరూ పార్టీకి మచ్చ తేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,జోగి రవి అడికే రాజు,రావుల భాస్కర్ సంతూగౌడ్ నవారు మురళీధర్ రెడ్డి,సూర్ రెడ్డి వినయ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నెల్లుట్ల జగన్, శ్రీకాంత్ రెడ్డి,పాండు యాదవ్ వెంకటరమణ గుప్తా బబ్లు మన్మోహన్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి కే.బాబు,ఎడ్ల కాడిరవి మజారుద్దీన్ ప్రభుదాస్ రామారావు,శేఖర్,బండి నారోతం రెడ్డి,సచిన్ షిండే,జీ.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**నిజాంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ముచ్చర్ల కల్పన,కు రూ.54 వేలు,చల్మెడ గ్రామానికి చెందిన కటికే మల్లికార్జున్, కురూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి,బక్కన్నగారి లింగం గౌడ్,శ్రీ తిరుమలయ్య ఆలయ చైర్మన్ రాంరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రమేష్,డైరెక్టర్లు బాజా రమేష్, చాట్లపల్లి ఎల్ల గౌడ్,కాకి రాజయ్య,బాజా నాగరాజు,దేశెట్టి లింగం, మెట్టు వెంకటేష్,జలంధర్,దేశెట్టి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వృద్ధురాలు మృతి..



**నిజాంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)**మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన జనగామ బాలవ్వ పాముకాటుతో మరణించడం జరిగింది.ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం బాలవ్వ తన పూరి గుడిసెలో పడుకొని ఉండగా పాము కాటు వేయడంతో మరణించినట్లు తెలిపారు.పక్కనే ఉన్నటువంటి పామును కర్ర సాయంతో చంపమన్నారు.మృతురాలి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి..



**నిజాంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్, చల్మెడ గ్రామాలలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించడం జరిగింది.కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన దాన్యం తేమ శాతం 17లోపు ఉండేవిధంగా చూడాలని తాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత,సెంటర్ ఇన్చార్జిలు రాజు,కరుణాకర్,రైతులు పాల్గొన్నారు.

## డా.కాసం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రాజేందర్ ధీగన్ సన్మానం



**మెహిదీపట్నం,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** చుడీబజార్ లోని డాక్టర్ రామ్ మనోహర్ లోహియా కమ్యూనిటీ హాల్ యందు భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేందర్ ఆద్వర్యంలో నిర్వహించిన భారత రత్న భారత రత్నడా.ఆర్.భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బీజేపీ గోల్కొండ జిల్లా యస్సీ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ ధీగన్ ఘనంగా సన్మానం అందుకున్నారు.

## 2017 నుంచి పనిచేస్తున్న వారికే పదవులు

**కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**



**బెల్లంపల్లి,ఏప్రిల్28(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీలో 2017 నుంచి పనిచేస్తున్న వారికి పార్టీలో పదవులు కల్పించనున్నట్టు డిసిసి అధ్యక్షురాలు సురేఖ స్పష్టం చేశారు.బెల్లంపల్లిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వినోద్ కలిసి ఆమె పాల్గొన్నారు.పార్టీని మండల,గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ అంటేనే అభివృద్ధికి మారుపేరని కాక వెంకటస్వామి ఈ ప్రాంతం కోసం ఎంతో కష్టపడ్డారని కార్మికులకు ఇక్కడున్న ప్రజలకు చేసిన సేవలు ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అన్నారు.కాక వారసులుగా ఈ ప్రాంతం ఎలా డెవలప్ చేయాలో,ఒక ప్రణాళిక బద్దంగా చేసుకొని ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులను అందరు కలిసి కట్టుగా పనిచేసి రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ శ్రేణులు గెలవాలని అన్నారు.అందుకు కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వస్తాయని,పార్టీ నుంచి సహాయ సహకారాలు వారికి ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**సెలవు దినాల్లో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి..**
**అందరూ ఆరోగ్యంగా ఉండాలి,బాగుండాలి**
**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల సెక్రటరీ బైరం శంకర్..**



**రామాయంపేట,ఏప్రిల్28(సూర్య రేఖ)** ఎండలు తీవ్రతరం అవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు డాక్టర్ల సూచనలు,సలహాలు పాటించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ సెక్రటరీ బైరం శంకర్ విజ్ఞప్తి చేశారు.వయసు పైబడిన వారు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు డాక్టర్ల సలహాలు,సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యంగా సెలవు దినాలు ఉన్నందున విద్యార్థులు చెరువుకుంటల వద్దకు ఈతలకు వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని గమనించాలని కోరారు.ఉపాధి పని జరుగుతున్న గ్రామాల్లో ఉపాధి కూలీలకు అందుబాటులో తాగునీరు,టెంట్లు ఏర్పాటు చేసి అస్వస్థతకు గురైతే వారికి చికిత్స కోసం ప్రధమ చికిత్స బాక్సులు అందుబాటులో ఉంచాలని అన్నారు.అలాగే పని చేసే కూలీలను కూడా ఎండతీవ్రం కాకుండా ముందే పని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నేడు లింగంపేటకు మంత్రి పొంగులేటి

**కామారెడ్డి,ఏప్రిల్28(సూర్యరేఖ)** లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో నిర్వహించనున్న భూ భారతి అవగాహన సదస్సుకు రెవెన్యూ,గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే మదన్ మోహన్ లు హాజరు కానున్నారు.భూ భారతి అవగాహన సదస్సుకు కాంగ్రెస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.భూ భారతి అవగాహన సదస్సు,పైలెట్ ప్రాజెక్ట్,ప్రోగ్రామ్స్ కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరు కానున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు హాజరై విజయంవంతం చేయాలని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలను బలోపితం చేయాలి..

**తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్**



**చేగుంట,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** ప్రాథమిక పాఠశాలలు బలోపేతమైనప్పుడే ఉన్నత పాఠశాలలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నావత్ సురేష్ అన్నారు.సోమవారం చేగుంట తపస్(టిపియూఎస్) కార్యాలయంలో నావత్ సురేష్ మాట్లాడుతూ...ప్రతి తరగతికి ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని,మధ్యాహ్న భోజన పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని అన్నారు.విద్యా సంవత్సరంలో ఎలాంటి శిక్షణ తరగతులు నిర్వహించరాదని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్,తపస్ జిల్లా నాయకులు చక్రవర్తి,రాజేశ్వర్,జ్ఞానేశ్వర్,తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి..

**జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ (ఏడిజె ఎఫ్)**
**తీగల శ్రీనివాస్ రావు**

మంచిర్యాల,ఏప్రిల్ 28(సూర్యరేఖ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి జీత భత్యాలు లేకుండా నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిస్వార్థంగా సేవ చేస్తున్న జర్నలిస్ట్,లకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని అల్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఉన్నత చదువులు చదివి జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రత్యేక అవకాశం కల్పించినట్లైతే వారిని ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహించినట్టు అవుతుందని అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ జీవితాలు మారలేదన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అనుమానస్పదంగా యువకుడు మృతి..






**చేగుంట,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం కన్యారంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కన్యారం గ్రామానికి చెందిన వడ్డే హరి (21) రాయి కొట్టుకొని జీవనం సాగిస్తున్నారు. సోమవారం గ్రామ పాఠశాల సమీపంలోని హైటెన్షన్ టవర్ వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.హరి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవునిపల్లిలో అక్రమ నిర్మాణలు.



**కామారెడ్డి,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలో ఇష్టానురీతంగా రోడ్డు కిరువపుల కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో దీంతో కాలనీవాసులు తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేల మోటార్ సైకిల్, స్కూల్ బస్సులు వెళ్లే ఈ మార్గంలో రోడ్డుకు ఆనుకొని కాంపౌండ్ వాళ్ళు కట్టడం వల్ల విద్యార్థులకు,కాలనీవాసులకు ఇబ్బందిగా ఉంటుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు తగిన చర్య తీసుకుని,ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.లేని యెడల కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని కాలనీవాసులు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను.. వెంటనే పరిష్కరించాలి..

**కలెక్టరేట్ ప్రజావాణికి 51 ఫిర్యాదులు...**
**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్**



**రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 28 (సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,డీఆర్ఓ సంగీత తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు.శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని,అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణిలో 51 ఫిర్యాదులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ16,ఇతర శాఖలకు21, మొత్తం 51 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు మండల తహాశీల్దారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన సి.ఎం.ఓ కార్పొరేట్



**మందమర్రి,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ సి.ఎం.ఓ కార్పొరేట్ కిరణ్ రాజ్ కుమార్ సోమవారం మందమర్రి ఏరియాను సందర్శించారు. నూతనంగా సి.ఎం.ఓ కార్పొరేట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారి ఏరియాను సందర్శించిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం.వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,ఎస్ సురేష్, డీజీఎం (ఈ ఎం) ఏరియా స్టోర్స్ ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి,ఏరియా వర్క్ షాప్ డివై ఎస్ఈ. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు వెళ్లి కాలుజారి చెరువులో పడి యువకుడు మృతి..



**చేగుంట,ఏప్రిల్ 28(సూర్యరేఖ)** దశదినకర్మ రోజున స్థానాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన బోనాల కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుర్కా హర్షవర్ధన (17) గ్రామంలోని బంధువుల దశదినకర్మ గ్రామ సమీపంలోని పెద్ద చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని బయటికి తీసి నార్సింగ్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే హర్షవర్ధన్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నిక



ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికైన రామ్మోహన్ రావు



**మణికొండ,ఏప్రిల్28(సూర్యరేఖ)** :మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని అసోసియేషన్ నూతన అధ్యక్షులు రామ్మోహన్ రావు వెల్లడించారు.ఈ మేరకు నూతన సభ్యులందరినీ కలుపుకొని పని చేస్తామన్నారు. సోమవారం అసోసియేషన్ నూతన సభ్యులను ఎన్నుకున్నారు.అధ్యక్షులు రామ్మోహన రావు ఉపాధ్యక్షునిగా నరహరి శాస్త్రి,ముఖ్య కార్యదర్శిగా శ్రీనివాస రావు,ఉప కార్యదర్శిగా రమేష్ కోశాధికారిగా హరి హరనాథ్ రెడ్డి సభ్యులుగా కోదండ రామి రెడ్డి,శ్రీనివాస్ రావు,లు ఎన్నికయ్యారు.ఎన్నికైన కమిటీ ఏక మొత్తంగా స్థానిక మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ ను తమ చీఫ్ పాట్రాన్ గా,ముఖ్య సలహా దారునిగా అందె లక్ష్మణ్ రావులను నిర్ణయించారు.ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను గ్రేటర్ అల్లకాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ ఉపాధ్యక్షుడు కో శాధికారి అభినందనలు తెలిపారు. రామ్మోహన్ రావు గత మాసంలో నేపాల్లో జరిగిన క్రీడా పోటీలలో పాల్గొని 6 బంగారు పతకాలు సాధించడంతో పాటు స్టేట్ మీట్ లో మాస్టర్ ఫోర్ విభాగంలో పాల్గొని ఒకటి బెంచ్ ప్రెస్,రెండవది డెడ్ లిఫ్ట్ బంగారు పతకాలు సాధించారు.దీంతో నూతన కమిటీ సభ్యులు రామ్మోహన్ రావును అభినందించారు.ఈ ఎన్నికలో గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల అధికారిగా సుమనలిని ఉప ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# రైతు వేదికలకు విడుదల కానీ నిధులు






**కొన్నిచోట్ల సొంత నిధులతో నిర్వహణ చేస్తున్న అధికారులు..**

**పేరుకుపోయిన కరెంటు బిల్లుల బకాయిలు..**

**కనీస సదుపాయాలు లేక రైతుల ఇబ్బందులు..**

**రామాయంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)** రైతు వేదికల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.వాటి నిర్వహణ కోసం గత ప్రభుత్వం నుండి ఇప్పటి ప్రభుత్వం వరకు రెండు సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడంతో విస్తరణ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కనీస వసతులు సైతం సరిగ్గా లేకపోవడంతో రైతు వేదికలకు వచ్చే రైతులు సైతం అసౌకర్యానికి గురవుతున్నారు. కొన్నిచోట్ల విద్యుత్ బిల్లులు పేరుకుపోవడంతో విద్యుత్ కనెక్షన్ సైతం నిలిపివేసిన ఘటనలు ఉన్నాయి.రైతు వేదికలకు విస్తరణ అధికారులు సైతం వెళ్లడానికి ఇష్టం చూపని పరిస్థితి నెలకొంది.రామాయంపేట మండల పరిధిలో రామాయంపేటతో పాటు అక్కన్నపేట కాట్రియాల రాయిలాపూర్ గ్రామాల్లో రైతు వేదిక క్లస్టర్లు ఉన్నాయి.

**ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటు....**

నాలుగేళ్ల క్రితం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నత లక్ష్యాలతో రైతువేదికలను నిర్మించింది. రైతులకు సలహాలు,సూచనలు,శిక్షణ తరగతుల నిర్వహణ,నూతన వంగడాలు,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుబాటులో ఉన్న ఎరువులు విత్తనాల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ వేదికలను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి 5000 మంది రైతులకు,రెండు నుంచి నాలుగు గ్రామాలను కలిపి ఒక క్లస్టర్ గా రైతు వేదికలను నిర్మించడం జరిగింది.ఈ రైతు వేదికలను అంతట ఒకే నమూనాగా నిర్మించడం కోసం అప్పటి ప్రభుత్వం రూ.22 లక్షల వ్యయంతో అంచనాలు రూపొందించింది.ఇందులో వ్యవసాయ శాఖ ద్వారా రూ.12 లక్షలు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేసి వీటిని నిర్మించారు.ప్రతి క్లస్టర్ కు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను నియమించి ఉదయం తొమ్మిది గంటల నుండి 10 గంటల వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఏఈఓలు అందుబాటులో ఉండి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వాలి.కానీ రైతు వేదికల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో పాటు నిర్వాహణ బాధ్యత కష్టంగా మారడంతో రైతు వేదికలు ఒక్కో సందర్భంలో తాళం తీసిన దాఖలాలు కూడా కనిపించడం చేయడం లేదు.

**మౌలిక వసతులు కరువు...**

చాలా రైతు వేదికల్లో మంచినీటి సౌకర్యం లేదు. అలాగే వేదికలను శుభ్రంగా ఉంచడానికి స్వీపర్ లను సైతం కూడా నియమించలేదు.తాగునీటి సౌకర్యం,విద్యుత్ సరఫరా,మరుగుదొడ్ల నిర్వహణకు విధులు అవసరమవుతాయి. ఆరంభంలో అప్పటి ప్రభుత్వం రూ.3 వేలు కేటాయించింది.అవి సరిపోకపోవడంతో రూ.7500 ఇస్తామని,ఆ తర్వాత రూ.9 వేలు ఇస్తామని ప్రకటించింది.ఆ మధ్యకాలంలో ఆరు నెలలకు సరిపడా నిధులు విడుదల చేయడం జరిగింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారుతుందని అధికారులతో పాటు రైతులు ఎంతో ఆశతో ఎదురు చూశారు.కానీ పరిస్థితి మాత్రం ఏ మాత్రం మారలేదు.దీంతో రైతు వేదికల నిర్వహణ కష్టతరంగా మారి అధికారులు తల పట్టుకుంటున్నారు.రైతులకు అవగాహనతో పాటు వీడియో కాన్ఫిడెన్స్ సమావేశాలు ఏర్పాటు చేసే సమయంలో అయ్యే ఖర్చులు సైతం సొంతంగా పెట్టుకునే పరిస్థితి నెలకొంది.రైతులు కూడా తగిన సౌకర్యాలు లేకపోవడంతో ఈ వేదికల్లో జరిగే సమావేశాలకు అవగాహన సదస్సులకు రావడానికి ఇష్టపడడం లేదు.దీంతో ఎంతో లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతువేదికలు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం కల్పించుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

**రెండేళ్ల నుంచి నిధులు రావడం లేదు- వ్యవసాయ అధికారి రాజు నారాయణ**

రైతు వేదికల నిర్వహణ మౌలిక వసతుల కోసం రెండు సంవత్సరాలుగా నిధులు రావడం లేదు. సీజన్ సమావేశాలకు ఈ వేదికలను తెరవడం జరుగుతుంది. మిగతా సమయాల్లో వీటి నిర్వాహణకు నిధులు లేకపోవడం వల్ల తీయలేకపోతున్నాం.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీ ఓ ప్రశాంత్



**చేగుంట,ఏప్రిల్28(సూర్య రేఖ)**చేగుంట మండలంలోని పెద్ద శివునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ పరిశీలించారు.లబ్ధిదారుల జాబితా చూస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపికైన వారి ఇళ్ల స్థలాలను,ఇండ్లను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు,ముదాం నాగరాజు,తలారి మహేందర్ అప్పల శ్రీనివాస్,ఎర్ర సిద్ధరాములు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ఆరబేట్టే యంత్రంపై రైతులకు అవగాహన



**మందమర్రి,ఏప్రిల్28(సూర్య రేఖ)** ఆటోమేటిక్ గా వరి శుభ్రత,ధాన్యం ఆరబెట్టే విధానం,యంత్రం వాడటం వలన కలిగే ప్రయోజనాలపై మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు.సోమవారం మందమర్రి మండలంలోని సారంగపల్లి వరి కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు ఆటోమేటిక్ వరి ధాన్యం శుభ్రత యంత్రం (ఆటోమేటిక్ వరి క్లీనర్)పై విధాన ప్రదర్శన,పూర్వక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ముత్యం తిరుపతి మాట్లాడుతూ..ఆటోమేటిక్ వరి క్లీనర్ లక్షెట్ పేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా మందమర్రి మండలానికి ఇవ్వబడిందని,ఈ యంత్రంను ఉపయోగించి కేవలం ఒక గంట వ్యవధిలో ఒక ఎకరా పొలంలో పండిన ధాన్యాన్ని శుభ్రపరచుకోవచ్చని ఈ యంత్రానికి అమర్చబడిన పొడవాటి పైపును ధాన్యం కుప్ప వద్ద ఉంచినప్పుడు విద్యుత్ మోటార్ ద్వారా యంత్రం పని చేసి ఫ్యాన్ ద్వారా ప్రత్యేక జాలీల నుండి నాణ్యమైన ధాన్యం ప్రత్యేకంగా వేరు చేయబడి అందులో నుండి తాలు,తప్ప,రాళ్లు,రప్పలు,మట్టి పెల్లలు,వరి గడ్డి వంటివి ప్రత్యేక మార్గం గుండా బయటికి వస్తాయని తెలిపారు.ఈ విధంగా ఈ యంత్రంను ఉపయోగించి శుభ్రపరచిన వరి ధాన్యం నాణ్యమైందిగా ఉండడం వలన కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఉండవని,తూకంలో ఎటువంటి హెచ్చులు లేకుండా ధాన్యాన్ని కోనుగోలు కేంద్రం వారు కొనుగోలు చేస్తారని తెలిపారు.కావున రైతులందరూ ఈ యంత్రాన్ని వినియోగించుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించడంలో సహకరించాలని ఏఈఓ సూచించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కనకరాజు,వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ రాయమల్లు,రైతులు ఫిరోజ్,మధునయ్య,గౌస్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన కళాశాలలో కొవ్వొత్తుల ర్యాలీ..



**రాజేంద్రనగర్,ఏప్రిల్28(సూర్యరేఖ)** :జమ్ము కాశ్మీర్ లోని పెహల్గాంలో పర్యాటక కేంద్రాన్ని వీక్షించడానికి వచ్చిన పర్యాటకులను ఉగ్రవాదులు హతమార్చడం బాధకరమని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ ప్రశాంత్ అన్నారు.ఇందుకు నిరసనగా మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో నుంచి నలుమూలల ప్రజలు అక్కడ అందాలను వీక్షించడానికి వస్తుంటారు.ఈ క్రమంలో ఉగ్రవాదులు 28 మందిని కాల్చి చంపారన్నారు.కేంద్ర ప్రభుత్వం తిరిగి బదులు ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి బోధన బోధనేతర విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో భూ భారతిపై అవగాహన సదస్సు





**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్,ఏప్రిల్28(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన సదస్సును రైతులు సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండలంలోని కావేలిగూడ గ్రామం ఎంఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి ఆర్ఓఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదాబైనామా,వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమలులోకి తీసుకొని వచ్చారన్నారు.ఈ చట్టం లో అంశాలను రైతులకు చేర వేయాలనే రైతులకు అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. ఈ చట్టం ప్రకారం గ్రామంలో ప్రతీ సంవత్సరం సవరించిన భూరికార్డులను ఎప్పటికప్పుడు హక్కు దారుల వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు.భూ హక్కులు ప్రజలకు అందే విధంగా ఈ చట్టం ప్రవేశం పెట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి,తహశీల్దార్ దత్తు,గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు శ్రీశైలం






**పరిగి,ఏప్రిల్28(సూర్య రేఖ) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ చేతుల మీదగా సమ్మర్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్ టియు పరిగి మండల మాజీ అధ్యక్షులు కావలి శ్రీశైలం విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు,అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పరిగి మండల విద్యాధికారి ఎం గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. ప్రధానోపాధ్యాయులు ఎండీ ఉస్మాన్ అలీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం పట్ల అభినందించారు. విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీశైలం అభినందించారు.విద్యార్థినీ,విద్యార్థులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ను కళలు,క్రాఫ్ట్ డిజైనింగ్ పువ్వులు,ఎడ్లబండ్లు అలంకరణ వస్తువులను చూసి విద్యార్థులను అభినందించారు. అనంతరం పిఆర్ టీయూ పరిగి మండల మాజీ అధ్యక్షులు కావలి శ్రీశైలంను అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు,మిట్ట కోడూర్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్,మాజీ ఎంపిటిసి జహీరాభి జహంగీర్ ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య,ఎమ్మార్సీ సిబ్బంది శ్రీశైలం,మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత,ప్రధాన కార్యదర్శి స్వర్ణలత,మహిళా సంఘం (వివో) రాములమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## ప్రజావాణికి 1ఫిర్యాదు..

## రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 28**ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్యాయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకున్నారు.బస్తీలో విద్యుత్ **దీపాలు వెలగడం లేదని దరఖాస్తు చేసుకున్నారు.** ఈ సందర్భంగా డాక్టర్ కే.రవికుమార్ మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు నమ్మకంతో అందిస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి,పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ప్రజా వాణిని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఎంసీ జయ ప్రకాష్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు



**కామారెడ్డి,ఏప్రిల్28(సూర్య రేఖ)** ఆత్మీయుల సమక్షంలో సోమవారం కామారెడ్డి జిల్లా క్రేడా సంఘం జిల్లా అధ్యక్షులు నర్సా గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.తన తోటి మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.నర్సాగౌడ్ మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆయన మిత్రులు తెలిపారు.ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో వారి మిత్రులు రామచంద్రనాయక్ తో పాటు సంఘు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.లక్ష్మీ నరసా గౌడ్ కు చండీ పరివార సభ్యులు,జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నక్క మల్లేశం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్ సభ సక్సెస్

**తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రెడ్డి మల్లేష్**




**కామారెడ్డి,ఏప్రిల్28(సూర్యరేఖ)**వరంగల్ సభ సూపర్ సక్సెస్ అయిందని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రెడ్డి మల్లేష్ అన్నారు.నిన్న వరంగల్ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పై వ్యతిరేకత ఉండటంతో ఈ సభకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారని మల్లేష్ తెలిపారు.ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ విజయఢంక మోగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆసరా పింఛన్లు రూ.2 వేల నుండి రూ.4 వేల వరకు పెంచుతామన్న ప్రభుత్వం ఇప్పటివరకు దాని ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తాం అన్న మాట ఎక్కడికి పోయిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ త్వరలో కనుమరుగైపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నల్లమడుగు సురేందర్ నాయకత్వంలో మరోసారి భారత రాష్ట్ర సమితి జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో అమరులైన భారతీయులకు ఘన నివాళులు..



**నిజాంపేట,ఏప్రిల్28(సూర్యరేఖ)** మండల పరిధిలో లోని రాంపూర్ లో సోమవారం ఇటీవల పహల్గావ్ ఉగ్రదాడిలో అమరులైన భారతీయుల ఆత్మ శాంతి చేకూరాలని గ్రామ యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.దేశం కోసం పోరాడుతున్న దేశ ప్రధాని మోడీ కోసం యావత్ దేశం మద్దతుగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జెల్ల లక్ష్మణ్,స్వామి,ఆంజనేయులు, రాజు ప్రసాద్ షబ్బీర్,గపూర్,సులేమాన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం

-మొదటిపేజీ తరువాయి

పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం"అని కేటీఆర్ అన్నారు





# పెళ్లెప్పుడో చెప్పిన విశ్వక్ సేన్.. వెయిటింగ్ అంటున్న ఫ్యాన్స్

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఇతనిని చూస్తే యాటిట్యూడ్ ఎక్కువ అని చాలా మంది అనుకుంటారు. పలు వివాదాలలో కూడా విశ్వక్ యాటిట్యూడ్ చూపించాడు అని కొందరు చెప్పుకొస్తుంటారు. అయితే మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్లెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.



# రొమాంటిక్ కామెడీగా 'సింగిల్'

తెలుగు హీరోల్లో శ్రీ విష్ణు కాస్త డిఫరెంట్ మూవీస్ చేస్తూ అలరిస్తుంటాడు. గతేడాది 'స్వాగ్' అనే ప్రయోగాత్మక సినిమా చేశాడు. కానీ ఇది జనాలకు నచ్చలేదు. దీంతో తనకు అచ్చొచ్చిన కామెడీనే మళ్లీ నమ్ముకున్నాడు. అలా చేసిన మూవీ 'సింగిల్'. మే 9న రిలీజ్ కాబోతున్న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ సినిమా ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. దీనిబట్టి చూస్తే.. సింగిల్ గా ఉండే శ్రీ విష్ణు జీవితంలోకి ఇద్దరమ్మాయిలు వస్తారు. తర్వాత వాళ్లతో ప్రేమ, రొమాన్స్, గొడవలు.. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.ల ట్రైలర్ లో కామెడీ బాగుంది. జోకులు బాగానే పేలాయి. చూస్తుంటే శ్రీ విష్ణు మరో హిట్ కొడతాడేమో అనిపిస్తుంది. రీసెంట్ గా వైరల్ అయిన బుల్లిరాజు అలియాస్ రేవంత్ ఈ సినిమాలోనూ నటించాడు. గీతా ఆర్ట్స్ సంస్థ దీన్ని నిర్మించగా.. కార్తీక్ రాజ్ దర్శకుడు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లు.



# మరోసారి వార్తలలోకి రాజమౌళి మహాభారతం.. ఆ ముగ్గురు హీరోలు ఫిక్స్ అయినట్టేనా?

భారతీయ సినిమా ముఖ చిత్రాన్ని మార్చేసిన టాలీవుడ్ దర్శకుడు రాజమౌళి. ఆయన కెరీర్‌లో ఒక్కటంటే ఒక్క ఫ్లాప్ లేదు. తీసిన ప్రతి సినిమా సెన్సేషన్. సినిమా సినిమాకి అంచనాలని పెంచేస్తూ హాలీవుడ్ రేంజ్‌లో చిత్రాలు తెరకెక్కిస్తున్నారు జక్కన్న. చివరిగా రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ చిత్రం తెలుగు సినిమాని ప్రపంచంలో ఇంకా పై స్థాయికి తీసుకెళ్లింది అని చెప్పవచ్చు. ప్రస్తుతం రాజమౌళి.. మహేష్ బాబుతో కలిసి క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీ హాలీవుడ్ స్టాండర్డ్స్‌లో ఉంటుందని తెలుస్తుంది. ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తి కాగా, మరి కొద్ది రోజులలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నాడు. అయితే రాజమౌళి ఎన్ని చిత్రాలు చేసిన ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ ఒకటి ఉంది. అది మరెదో కాదు మహాభారతం. ఎన్నో ఏళ్ళు క్రితమే రాజమౌళి మహాభారత కావ్యాన్ని తెరకెక్కించడం తన జీవిత లక్ష్యం అని చెప్పుకొచ్చారు. ఇది చేయడానికి చాలా సమయం పడుతుందనన్నారు. జక్కన్నకి మన పురాణాలు, ఇతిహాసాలు పట్ల ఉన్న గ్రిప్ ఉండడంతో మహాభారతాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కిస్తాడని అందరు అనుకుంటున్నారు. ఆరు సంవత్సరాలు పాటు నాలుగు భాగాలుగా ఈ ప్రాజెక్ట్ చేయనున్నారని, ఇందులో సూపర్ స్టార్స్ భాగం కానున్నారని టాక్స్ వినిపిస్తున్నాయి. రాజమౌళి, మహాభారతం చేస్తే ఇందులో రామ్ చరణ్, ఎన్టీఆర్ ఫిక్స్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఇక తాజాగా మరో నటుడి పేరు కూడా ఫిక్స్ అయింది. హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా దర్శక ధీర రాజమౌళితో పాటు హిట్ 1, 2 హీరోలు విశ్వక్ సేన్, అడివి శేష్ గెస్టులుగా హాజరయ్యారు. కలర్‌ఫుల్ గా జరిగిన వేడుకలో యాంకర్ సుమ సరదాగా నిర్వహించిన స్టేజి ఇంటర్వ్యూలో ఒక ఆసక్తికరమైన అప్డేట్ రాబట్టింది. రాజమౌళి డ్రీం ప్రాజెక్టు అయిన మహాభారతంలో నాని క్యారక్టర్ ఫిక్స్ అయిందని రూమర్స్ వస్తున్నాయి. ఇది నిజమేనా అని సుమ ప్రశ్నించింది. దానికి జక్కన్న ఠక్కున బదులిస్తూ నాని డెఫినిట్ గా ఉంటాడని చెప్పడంతో ప్రాంగణంలో ఉన్న ఆడియన్స్ చప్పట్లతో హోరెత్తిపోయింది. పాత్ర ఏంటనేది రివీల్ చేయకపోయిన, జక్కన్న డ్రీమ్ ప్రాజెక్ట్ లో నాని ఉంటాడని తెలియడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇక నానికి ఏ పాత్ర అయితే బాగుంటుందో అని ఆలోచనలు చేస్తున్నారు.



# నేను కొందరిని బాధపెట్టాను

## శ్రుతి హాసన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

శ్రుతి హాసన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి వచ్చింది. కెరియర్ తొలినాళ్లలో వరుస ఫెయిల్యూర్స్‌తో ఇబ్బందిపడ్డా.. ఆ తర్వాత వరుస హిట్‌లతో అగ్రహీరోయిన్‌గా ఎదిగింది. అయితే, శ్రుతి సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితం, లవ్ ఎఫైర్స్, బ్రేక్‌లతో వార్తల్లో నిలుస్తుంది. ప్రేమ వ్యవహారాలు, బ్రేక్‌లపై సైతం ఎలాంటి దాపరికం లేకుండానే స్పందిస్తూ వస్తుంది. ఇటీవల ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గత సంబంధాలతో పాటు వాటి నుంచి నేర్చుకున్న పాఠాలు చేర్చుకున్నానని వ్యాఖ్యానించింది. ఇటీవల ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆమె తన గత సంబంధాలు, వాటి వల్ల నేర్చుకున్న పాఠాలు, పశ్చాత్తాపంపై కీలక వ్యాఖ్యలు చేసింది. కొంతమంది చాలా విలువైన వ్యక్తులను బాధపెట్టానని.. అలా చేసి ఉండాల్సి కాదని అనిపిస్తుందని చెప్పింది. దానిపై ప్రస్తుతం బాధపడుతూ.. క్షమాపణలు కోరుంటానని తెలిపింది. మిగతా విషయాల్లో తనకు ఎలాంటి రిగ్రెట్స్ లేవని.. పలుసార్లు సరదాగా, అనాలోచితంగా ప్రవర్తించినా ఇతరులను బాధపెట్టడం మాత్రం బాధ కలిగిస్తుందని పేర్కొంది. తన లవర్ ఎఫైర్స్, బ్రేక్‌లపై స్పందిస్తూ.. అందరి జీవితంలో ఓ ప్రమాదకరమైన మాజీ ప్రేమికుడు ఉంటాడని.. అది తప్ప మిగతా బంధాలను ఎలాంటి పశ్చాత్తాపం లేకుండానే ముగించినట్లు చెప్పింది. తనను చాలామంది ఇతను ఎన్నో బాయ్‌ఫ్రెండ్ అని ప్రశ్నిస్తుంటారని.. వారికి అది కేవలం ఒక నెంబర్ మాత్రమేనని.. తాను మాత్రం కోరుకున్న పొందడంలో విఫలమయ్యాదన్న దానికి గుర్తు మాత్రమేనని.. దాన్ని గురించి సిగ్గుపడనని, మనిషిగా కొంచెం బాధగా ఉంటుందని తెలిపింది.



# అల్లు అర్జున్- అట్లీ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్న క్రేజీ హీరోయిన్

తెలుగు చిత్రం సీతారామంతో వెలుగులోకి వచ్చిన నటి మృణాల్ ఠాకూర్. అంతకుముందు హిందీ, మరాఠీ తదితర చిత్రాల్లో నటించారు. అయితే సీతారామం చిత్రం ఈమెని తెలుగులో స్టార్ హీరోయిన్‌ను చేసింది. అంతేకాకుండా తమిళం లోను పాపులర్ చేసింది. ఆమె నటించిన మరో చిత్రం హాయ్ నాన్న. నాని కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన నటించిన ఫ్యామిలీ స్టార్ చిత్రం నిరాశ పచడంతో క్రేజ్ ఒకసారిగా తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా మొఖం దాటేసాయి. అదేవిధంగా హిందీలో లస్ట్ స్టోరీస్ చిత్రంలో మెప్పించిన ఈ బ్యూటీ తెలుగులో అడివి శేష్ చిత్రం డెకాయిట్‌లో నటిస్తున్నారు. తాజాగా ప్రభాస్‌కు జతగా స్పిరిట్ చిత్రంలో నటించే అవకాశం తలుపు తట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ అమ్మడికి మరో లక్కీ సాంగ్స్ వరించిందని తాజాగా సామాజి మాధ్యమాల్లో ప్రచారం వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప%-% 2 చిత్రంతో పాన్ ఇండియా మార్కెట్‌నే మార్చేశారు. ఆయనకు డైరెక్ట్‌గా కోలీవుడ్‌లొ ఒక చిత్రం చేయాలన్న కోరిక చాలాకాలంగా ఉంది. అలా లింగు స్వామి దర్శకత్వంలో చిత్రం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే, కారణాలు ఏమైనా ఆ చిత్రం సెట్ పైకి వెళ్లలేదు. అలాంటిది తాజాగా అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం చేయడానికి అల్లు అర్జున్ సిద్ధమయ్యారు. అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ చిత్రంలో ముగ్గురు కథానాయకలు ఉంటారని సమాచారం. అందుకోసం జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటానితో చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా ఈ లిస్టులో నటి మణాల్ ఠాగూర్ ముందు వరుసలో చేరినట్లు తెలిసింది. ఈమె ఈ క్రేజీ చిత్రంలో నటించడం దాదాపు ఖరారు అయినట్టు, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,